# అథర్వశిరోపనిషత్తు

– డా. పీసపాటి వేంకటనాగ నరసింహ మారుతి

**ఉపోద్ఘాతము :**

అథర్వణవేదాంతర్గత అథర్వశిరోపనిషత్తు విశ్వముయొక్క అర్థ అనర్థములను వ్రాతసూచికంగా తెలుపుచున్నది. తెలియబడే సమస్తమునకు ఆత్మ తానే ఆధారమై, తాను మాత్రము దేనిపైనా ఆధారపడకుండా ఉండి అక్షరపరబ్రహ్మమును నిరూపించుచున్నది. ఈ ఉపనిషత్తు "భద్రం కర్ణేభిః......" అను మంగళప్రదమైన మంత్రములతో ఆరంభమగుచున్నది.

ఒకమారు దేవతలందరూ ఆత్మజ్ఞానజిజ్ఞాసులై, పరతత్త్వమును తెలుసుకొనవలెనను కోరికతో రుద్రలోకం వచ్చి రుద్రభగవానుని భక్తితో నమస్కరించి ఈవిధంగా ప్రశ్నించిరి. స్వామి! మీరెవరు? మీ తత్త్వమేమి? అని. దానికి సమాధానముగా రుద్రభగవానుడు ఈ సృష్టి అంతటికి ప్రారంభమునకు ముందు నేను మాత్రమే ఏకరూపుడునై ఉన్నాను. అనగా ఈ సృష్టి లేనప్పుడూ నేను ఉన్నాను. వర్తమానంలోనూ నేను ఉంటున్నాను. భవిష్యత్తుయందు నేను ఉండెదను. నా కన్న భిన్నమైనది ఏదియు ఏకాలమందూ లేదు. ప్రతి జీవునియొక్క అంతరాంతరములలోను, సర్వదిక్కులయందు వేంచేసియున్నది నేనే. ఈ కనిపించు జగత్తులో నిత్యము, అనిత్యము నేనే. సృష్టికి ముందు, సృష్టికి తరువాత, సృష్టిగాను నేనే ఉన్నాను. పది దిక్కులలోనూ నేనే సమస్తజీవులరూపమై ఉన్నాను. నేనే స్త్రీ, పురుష, నపుంసక ఉపాధులను ఆశ్రయించుచున్నాను. గాయత్రీ–సావిత్రీ–సరస్వతీ రూపాలుగా, త్రిష్టుప్–జగతి–అనుష్టుప్ ఛందస్సులుగా, యజ్ఞక్రియలలో గార్హపత్యాగ్ని–దక్షిణాగ్ని– ఆహవనీయాగ్నిగా వివిధ తేజోరూపములలో భాసించువాడను నేనే. నేనే సత్స్వరూపమగు సత్యమును.

గోరూపముగా ఉన్నవాడను, గౌరీదేవిగా భాసించువాడను నేనే. నేనే జ్యేష్ఠుడను, శ్రేష్ఠుడను. నేనే జలముగా, తేజస్సుగా భాసించుచున్నాను. చతుర్వేదస్వరూపడను నేనే. మార్పుచెందనిది, మార్పుచెందునదికూడా నేనే. రహస్యమును నేనే. పవిత్రుడను నేనే. ఈ సమస్త జగత్తుయొక్క ముందు, మధ్య, చివర, లోపల, వెలుపల అంతటా నేను వ్యాపించియున్నాను. నేను జ్యోతిస్వరూపడను. నన్ను తెలుసుకొనినయెడల సమస్త దేవతలను ఎరిగినట్లే. ఈ భూమినంతటిని కిరణములచేతను, బ్రాహ్మణులను వేదములచేతను, హవిస్సును ఆజ్యముచేతను, సత్యమును సత్యముచేతను, ధర్మమును ధర్మముచేతను నేను నా తేజస్సుతో రక్షించుచున్నాను. ఈవిధముగా పలికి రుద్రభగవానుడు అంతర్థానమాయెను. తదనంతరము దేవతలందరూ ఆ రుద్రదేవుని స్తుతించిరి.

వేద-వేదాంతశాస్త్రములచే కీర్తింపబడు భగవానుడు రుద్రుడే. ఎవ్వరైతే భూ-భువర్-సువర్లోకములుగా, సృష్టికర్తయగు బ్రహ్మగా ప్రకాశించుచున్నాడో అట్టి స్వరూపమునకు నమస్కారము. నీవు ఓంకారరూపుడవుగా, విశ్వరూపునిగా సమస్తమునూ పోషిస్తూ విష్ణువుగా ఉన్నది కూడా నీవే. విష్ణువుగా, మహేశ్వరునిగా, ఉమాస్వరూపముగా, వినాయకునిగా, స్కందునిగా, ఇంద్రునిగా మాచేత ఆరాధింపబడువాడవు స్వామివి నీవే. నీవే అగ్నిరూపుడవు. భూః-భువః-సువః-మహః-జనః-తపః-సత్యః అను సప్తలోకములు నీయొక్క లీలాప్రదర్శకములే. భూమి, జలము, తేజస్సు, వాయువు, ఆకాశము ఇవి అన్నియూ నీ రూపములే. సూర్యునిగా ప్రకాశించునది నీవే. చంద్రునిగా ఆహ్లాదపరచునదియూ నీవే. ప్రాణశక్తి, కాలము, సంహారకశక్తి ఇవి అన్నియూ నీ చమత్కారములే. నీవే యముడవు. నీవే మృత్యుస్వరూపడవు. నీవే అమృతస్వరూపునిగా ప్రకాశించువాడవు. త్రికాలస్వరూపునిగా అంతటా ఉన్నది నీవే.

ఓ రుద్రభగవాన్! నీవు నీయొక్క సమగ్రత్వ సత్స్వరూపలీలచే ప్రణవస్వరూపడవై ఉన్నావు. ఆదిలో ఓం, మధ్యలో భూ–భువః–సువః, అంతములో సమస్తమును జయింపజేయునట్టి ప్రణవస్వరూపడవు. నీవు జీవాత్మ–పరమాత్మగా, ద్రష్ట–దర్శనము–దృశ్యముగా భాసించుచున్నావు. నీవే శాంతివి, ప్రవృద్ధరూప పుష్టివి, సంతోషరూప తుష్టివి. విశ్వేశ్వరుడగు నిను దర్శించి ధన్యులమగుచున్నాము. మీ అక్షర–ప్రణవస్వరూపము సర్వలోకహితము. మీ స్వరూపము అత్యంతసూక్ష్మము. హే పరమాత్మా! మీయొక్క స్వరూపము పరమశాంతము, సౌమ్యము మరియు పరిపూర్ణమైనది. అది మనోవాక్కులచే గ్రహించుటకు శక్యముగానిది. హే రుద్ర! దేవా! సమస్తదేవతలు, సర్వప్రాణులు నీ హృదయమునందే ప్రతిష్ఠితులై ఉన్నారు. ఈవిధముగా మీరు అద్వితీయులు. మేము మీకు అభిన్నులము. ఉత్తరదిక్ సంజ్ఞయగు నివృత్తిస్థానమే మీ శిరస్సు. దక్షిణదిక్ సంజ్ఞయగు ప్రకృతి స్థానమే మీరు సంచరించు ప్రదేశము. మీ నివృత్తిస్థానమగు ఉత్తరమే ఓంకారము. ఏది ఓంకారమో అదియే ప్రణవము. ఏది ప్రణవమో అదియే జాగ్రత్–స్వప్న–సుషుప్తులలో సర్వవ్యాపకము. ఏది సర్వవ్యాపకమో అది అనంతము. ఆ అనంతమే తారము. ఏది తారమో అది సూక్ష్మము. ఏది సూక్ష్మమో అది శుక్లము. ఏది శుక్లమో అది వైద్యుతము. ఏది వైద్యుతమో అది పరబ్రహ్మము. ఈవిధముగా దృక్–దృశ్య–ద్రష్ట–దర్శనము, సర్వజీవుల సహజరూపము పరబ్రహ్మమే. సర్వములోనూ సర్వముగాను విస్తరించి ఉండుటచేత మీరే ఈశానుడు, మహాదేవుడు, మహేశ్వరుడు. ఓం అని ఉచ్చారణ చేసినంత మాత్రమున జీవుడు సంసారము నుండి ఉద్ధరించబడుచున్నాడు. అందుచేత ఓంకారస్వరూపనిగా నిన్ను భావించుచున్నాము. ఓంకారతత్త్వమును పలుకుటచే ఋక్–యజుః–సామ—అథర్వ వేదముల ద్వారా నిర్వహించు యజ్ఞఫలమును పొందుచున్నాము. మమ్ములను బ్రహ్మస్వరూపులుగా తీర్చిదిద్దుతున్నారు కావున మీరు ప్రణవస్వరూపులు. ప్రణయత్వాత్ ప్రణవమ్. నువ్వుగింజలన్నింటి యందు నూనె ఉండునట్లు రుద్రతత్వము సర్వజీవులయందు ఉన్నది. అందుచేత మీరు సర్వవ్యాపిగా ఉపాసింపబడుచున్నారు. ఏ తత్త్వమును

ఉచ్చరించటం చేత ఆద్యంతరాహిత్యము అనుభవమగుచున్నదో ఆ అనంతతత్త్వము కారణంగా మీరు అనంతునిగా కొనియాడబడుచున్నారు. గర్భస్థ–జన్మ–వ్యాధి–జరా–మరణ–సంసార—మహత్ భయము నుండి తరిస్తున్న(తారయతేతి రుద్రః తారమ్) కారణంచేత తారమ్ అని చెప్పుకుంటున్నారు. నీ నామము స్మరించుటచే బుద్ధి సూక్ష్మమై జీవుడు పరతత్త్వమును అధిరోహిస్తున్నాడు. అందుచేత మీరు సూక్ష్మము. అదేవిధముగా మీరు శుక్లముగా, వైద్యుతముగా, జ్యోతిస్వరూపునిగా కూడా కీర్తింపబడుచున్నారు. ఇహము నుండి పరము చేరుటకు మీరే మార్గము, అందుచేత మీరే పరబ్రహ్మము. లోకాలన్నీ మీయందు లీనమగుటచేత మీరే సృష్టి–స్థితి–సంహారకర్త. ఏకమై అనేకమును సృజించుచున్నారు కాబట్టి మీరు ఏకః అని పిలువబడుచున్నారు. అన్నింటా వెలయుటచే మీరు ఈశానులు. సర్వ జ్ఞానసంపదలకు నిధి అగుటచే, ఆత్మజ్ఞానమును అందించుటచే మీరు భగవాన్ అని కొలవబడుచున్నారు. ఆత్మస్వరూపుడగు రుద్రభగవానుడే సర్వదా ఉపాసించదగినవాడు. ఋషులు, మునులు ఉపాసనచేసి చివరకు చేరు స్థానము రుద్రపరమాత్మ స్థానము.

సర్వమును రుద్రపరమాత్మగా దర్శించనివారు శాశ్వత సుఖశాంతులను పొందుటలేదు. ఇంద్రియములు ప్రాణశక్తిచే కదలుచున్నవి. ప్రాణముల అంతరమున మనస్సు ఉన్నది. ఆ మనస్సుయొక్క అంతరమున లింగశరీరము ఉన్నది. ఆ లింగశరీరములో ఉన్న సర్వదోషములకు మూలము తృష్ణ. ఆ తృష్ణను నివారించువాడు రుద్రభగవానుడే. లింగదేహమందు తపస్సుతో రుద్రభగవానుని ప్రతిక్షేపించుటయే పాశుపతవ్రతము. అగ్ని, వాయువు, జలము, స్థలము, వ్యోమము అన్నీ భస్మరూపములే. మనస్సు–దృష్టి–కళ్ళు సర్వము భస్మస్వరూపమే. అగ్నిరితి భస్మ, వాయురితి భస్మ, జలమితి భస్మ, స్థలమితి భస్మ, వ్యోమ ఇతి భస్మ, అహమితి భస్మ అను ఏడుమంత్రములతో భస్మమును గ్రహించి దేహమున వ్రాసుకొనవలెను. ఇది పాశుపతవ్రతము.

ఏ తత్త్వోపాసకుడు నిత్యము ఈ అథర్వశిరోపనిషత్తును అధ్యయనము చేయునో అతడు బ్రహ్మయజ్ఞవిదుడై, అగ్నివలె పవిత్రుడు అగుచున్నాడు. సర్వతీర్థములలో స్నానముచేసిన ఫలమును పొందుచున్నాడు. చతుర్వేదపారాయణ, సమస్తధర్మాశ్రయ ఫలమును పొందుచున్నాడు. ఈ ఉపనిషత్తును అధ్యయనము చేయువాడు సర్వదేవతల యొక్క తత్త్వమును గ్రహించగలడు. ఈ ఉపనిషత్తును ముమ్మారు జపించిన దేవతల ఆనందస్థానమున ప్రవేశించగలడు.

స్వస్తి

# అథర్వశిరోపనిషత్  శివాథర్వశీర్షం చ
# అథర్వవేదీయ శైవ ఉపనిషత్

**శ్లో**. అథర్వశిరసామర్థమనర్థప్రోతవాచకం ।
సర్వాధారమనాధారం స్వమాత్రత్రైపదాక్షరమ్ ॥

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ అథర్వశిరోపనిషత్ ప్రారంభః**

ఓం దేవా హ వై స్వర్గం లోకమాయంస్తే రుద్రమపృచ్ఛన్కో భవానితి.

సోఽబ్రవీదహమేకః ప్రథమమాసం వర్తామి చ భవిష్యామి చ నాన్యః కశ్చిన్మత్తో వ్యతిరిక్త ఇతి.

సోఽన్తరాదంతరం ప్రావిశత్ దిశో వ్యంతరం ప్రావిశత్ సోఽహం నిత్యానిత్యోఽహం వ్యక్తావ్యక్తో బ్రహ్మాహం బ్రహ్మాహం ప్రాంచః ప్రత్యంచోఽహం దక్షిణాంచ ఉదంచోహం అధశ్చోర్ధ్వం చాహం దిశశ్చ ప్రతిదిశశ్చాహం పుమానపుమాన్ స్త్రియశ్చాహం గాయత్ర్యహం సావిత్ర్యహం త్రిష్టుబ్జగత్యనుష్టుప్ చాహం ఛందోఽహం గార్హపత్యో దక్షిణాగ్నిరాహవనీయోఽహం సత్యోఽహం గౌరహం గౌర్యహమృగహం యజురహం సామాహమథర్వాంగిరసోఽహం జ్యేష్ఠోఽహం శ్రేష్ఠోఽహం వరిష్ఠోఽహమాపోఽహం తేజోఽహం గుహ్యోఽహం అరణ్యోఽహమక్షరమహం

క్షరమహం పుష్కరమహం పవిత్రమహముగ్రం చ మధ్యం చ బహిశ్చ పురస్తాజ్జ్యోతిరిత్యహమేవ సర్వేభ్యో మామేవ స సర్వః సమాం యో మాం వేద స సర్వాందేవాన్వేద సర్వాంశ్చ వేదాన్సాంగానపి బ్రహ్మ బ్రాహ్మణైశ్చ గాం గోభిర్బ్రాహ్మణాన్బ్రాహ్మణేన హవిర్హవిషా ఆయురాయుషా సత్యేన సత్యం ధర్మేణ ధర్మం తర్పయామి స్వేన తేజసా.

తతో హ వై తే దేవా రుద్రమపృచ్ఛన్ తే దేవా రుద్రమపశ్యన్ ।
తే దేవా రుద్రమధ్యాశంస్తే తతో దేవా ఊర్ధ్వబాహవో రుద్రం స్తువంతి ॥ ॥ 1 ॥

ఓం యో వై రుద్రః స భగవాన్యశ్చ బ్రహ్మా తస్మై వై నమోనమః ॥ ॥ 1 ॥

యో వై రుద్రః స భగవాన్ యశ్చ విష్ణుస్తస్మై వై నమోనమః ॥ ॥ 2 ॥

యో వై రుద్రః స భగవాన్యశ్చ స్కందస్తస్మై వై నమోనమః ॥ ॥ 3 ॥

యో వై రుద్రః స భగవాన్యశ్చేంద్రస్తస్మై వై నమోనమః ॥ ॥ 4 ॥

యో వై రుద్రః స భగవాన్యశ్చాగ్నిస్తస్మై వై నమోనమః ॥ ॥ 5 ॥

యో వై రుద్రః స భగవాన్యశ్చ వాయుస్తస్మై వై నమోనమః ॥ ॥ 6 ॥

యో వై రుద్రః స భగవాన్యశ్చ సూర్యస్తస్మై వై నమోనమః ॥ ॥ 7 ॥

యో వై రుద్రః స భగవాన్యశ్చ సోమస్తస్మై వై నమోనమః ॥ ॥ 8 ॥

యో వై రుద్రః స భగవాన్యే చాష్టౌ గ్రహాస్తస్మై వై నమోనమః ॥ ॥ 9 ॥

యో వై రుద్రః స భగవాన్యే చాష్టౌ ప్రతిగ్రహాస్తస్మై వై నమోనమః ॥ ॥ 10 ॥

యో వై రుద్రః స భగవాన్యాచ భూస్తస్మై వై నమోనమః ॥ ॥ 11 ॥

యో వై రుద్రః స భగవాన్యా చ భువస్తస్మై వై నమోనమః ॥ ॥ 12 ॥

యో వై రుద్రః స భగవాన్యా చ స్వస్తస్మై వై నమోనమః ॥ ॥ 13 ॥

యో వై రుద్రః స భగవాన్యచ్చ మహస్తస్మై వై నమోనమః ॥ ॥ 14 ॥

యో వై రుద్రః స భగవాన్యా చ పృథివీ తస్మై వై నమోనమః ॥ ॥ 15 ॥

యో వై రుద్రః స భగవాన్యచ్చాంతరిక్షం తస్మై వై నమోనమః ॥ ॥ 16 ॥

యో వై రుద్రః స భగవాన్యా చ ద్యౌస్తస్మై వై నమోనమః ॥ ॥ 17 ॥

యో వై రుద్రః స భగవాన్యాశ్చాపస్తస్మై వై నమోనమః ॥ ॥ 18 ॥

యో వై రుద్రః స భగవాన్యచ్చ తేజస్తస్మై వై నమోనమః ॥ ॥ 19 ॥

యో వై రుద్రః స భగవాన్యశ్చ కాలస్తస్మై వై నమోనమః ॥ ॥ 20 ॥

యో వై రుద్రః స భగవాన్యశ్చ యమస్తస్మై వై నమోనమః ॥ ॥ 21 ॥

యో వై రుద్రః స భగవాన్యశ్చ మృత్యుస్తస్మై వై నమోనమః ॥ ॥ 22 ॥

యో వై రుద్రః స భగవాన్యచ్చామృతం తస్మై వై నమోనమః ॥ ॥ 23 ॥

యో వై రుద్రః స భగవాన్యచ్చాకాశం తస్మై వై నమోనమః ॥ ॥ 24 ॥

యో వై రుద్రః స భగవాన్యచ్చ విశ్వం తస్మై వై నమోనమః ॥ ॥ 25 ॥

యో వై రుద్రః స భగవాన్యాచ్చ స్థూలం తస్మై వై నమోనమః ॥ ॥ 26 ॥

యో వై రుద్రః స భగవాన్యచ్చ సూక్ష్మం తస్మై వై నమోనమః ॥ ॥ 27 ॥

యో వై రుద్రః స భగవాన్యచ్చ శుక్లం తస్మై నమోనమః ॥ ॥ 28 ॥

యో వై రుద్రః స భగవాన్యచ్చ కృష్ణం తస్మై వై నమోనమః ॥ ॥ 29 ॥

యో వై రుద్రః స భగవాన్యచ్చ కృత్స్నం తస్మై వై నమోనమః ॥ ॥ 30 ॥

యో వై రుద్రః స భగవాన్యచ్చ సత్యం తస్మై వై నమోనమః ॥ ॥ 31 ॥

యో వై రుద్రః స భగవాన్యచ్చ సర్వం తస్మై వై నమోనమః ॥ ॥ 32 ॥ ॥ 2 ॥

భూస్తే ఆదిర్మధ్యం భువః స్వస్తే శీర్షం విశ్వరూపోఽసి బ్రహ్మైకస్త్వం ద్విధా త్రిధా వృద్ధిస్త్వం శాంతిస్త్వం పుష్టిస్త్వం హుతమహుతం దత్తమదత్తం సర్వమసర్వం విశ్వమవిశ్వం కృతమకృతం పరమపరం పరాయణం చ త్వం.

అపామ సోమమమృతా అభూమాగన్మ జ్యోతిరవిదామ దేవాన్.

కిం నూనమస్మాన్కృణవదరాతిః కిము ధూర్తిరమృతం మార్త్యస్య.

సోమసూర్యపురస్తాత్ సూక్ష్మః పురుషః.

సర్వం జగద్ధితం వా ఏతదక్షరం ప్రాజాపత్యం సూక్ష్మం సౌమ్యం పురుషం గ్రాహ్యమగ్రాహ్యేణ భావం భావేన సౌమ్యం సౌమ్యేన సూక్ష్మం సూక్ష్మేణ వాయవ్యం వాయవ్యేన గ్రసతి స్వేన తేజసా తస్మాదుపసంహర్త్రే మహాగ్రాసాయ వై నమో నమః.

హృదిస్థా దేవతాః సర్వా హృది ప్రాణే ప్రతిష్ఠితాః.

హృది త్వమసి యో నిత్యం తిస్రో మాత్రాః పరస్తు సః.

తస్యోత్తరతః శిరో దక్షిణతః పాదౌ య ఉత్తరతః స ఓంకారః య ఓంకారః స ప్రణవః యః ప్రణవః స సర్వవ్యాపీ యః సర్వవ్యాపీ సోఽనంతః యోఽనంతస్తత్తారం యత్తారం తత్సూక్ష్మం తచ్ఛుక్లం యచ్ఛుక్లం తద్వైద్యుతం యద్వైద్యుతం తత్పరం బ్రహ్మ యత్పరం బ్రహ్మ స ఏకః య ఏకః స రుద్రః య రుద్రః యో రుద్రః స ఈశానః య ఈశానః స భగవాన్ మహేశ్వరః ॥ ॥ 3 ॥

అథ కస్మాదుచ్యత ఓంకారో యస్మాదుచ్చార్యమాణ ఏవ ప్రాణానూర్ధ్వముత్క్రామయతి తస్మాదుచ్యతే ఓంకారః.

అథ కస్మాదుచ్యతే ప్రణవః యస్మాదుచ్చార్యమాణ ఏవ ఋగ్యజుఃసామాథర్వాంగిరసం బ్రహ్మ బ్రాహ్మణేభ్యః ప్రణామయతి నామయతి చ తస్మాదుచ్యతే ప్రణవః.

అథ కస్మాదుచ్యతే సర్వవ్యాపీ యస్మాదుచ్చార్యమాణ ఏవ సర్వాంలోకాన్వ్యాప్నోతి స్నేహో యథా పలలపిండమివ శాంతరూపమోతప్రోతమనుప్రాప్తో వ్యతిసృష్టశ్చ తస్మాదుచ్యతే సర్వవ్యాపీ.

అథ కస్మాదుచ్యతేఽనంతో యస్మాదుచ్చార్యమాణ ఏవ తిర్యగూర్ధ్వమధస్తాచ్చాస్యాంతో నోపలభ్యతే తస్మాదుచ్యతేఽనంతః.

అథ కస్మాదుచ్యతే తారం యస్మాదుచ్చారమాణ ఏవ గర్భజన్మవ్యాధిజరామరణ సంసారమహాభయా త్తారయతి త్రాయతే చ తస్మాదుచ్యతే తారం.

అథ కస్మాదుచ్యతే శుక్లం యస్మాదుచ్చార్యమాణ ఏవ క్లందతే క్లామయతి చ తస్మాదుచ్యతే శుక్లం.

అథ కస్మాదుచ్యతే సూక్ష్మం యస్మాదుచ్చార్యమాణ ఏవ సూక్ష్మో భూత్వా శరీరాణ్యధితిష్ఠతి సర్వాణి చాంగాన్యభిమృశతి తస్మాదుచ్యతే సూక్ష్మం.

అథ కస్మాదుచ్యతే వైద్యుతం యస్మాదుచ్చార్యమాణ ఏవ వ్యక్తే మహతి తమసి ద్యోతయతి తస్మాదుచ్యతే వైద్యుతం.

అథ కస్మాదుచ్యతే పరం బ్రహ్మ యస్మాత్పరమపరం పరాయణం చ బృహద్బృహత్యా బృంహయతి తస్మాదుచ్యతే పరం బ్రహ్మ.

అథ కస్మాదుచ్యతే ఏకః యః సర్వాన్ప్రాణాన్సంభక్ష్య సంభక్షణేనాజః సంసృజతి విసృజతి తీర్థమేకే వ్రజంతి తీర్థమేకే దక్షిణాః ప్రత్యంచ ఉదంచః ప్రాంచోఽభివ్రజంత్యేకే తేషాం సర్వేషామిహ సద్గతిః.

సాకం స ఏకో భూతశ్చరతి ప్రజానాం తస్మాదుచ్యత ఏకః. అథ కస్మాదుచ్యతే రుద్రః యస్మాదృషిభిర్నాన్యైర్భక్తైర్ద్రుతమస్య రూపముపలభ్యతే తస్మాదుచ్యతే రుద్రః.
అథ కస్మాదుచ్యతే ఈశానః యః సర్వాందేవానీశతే ఈశానీభిర్జననీభిశ్చ పరమశక్తిభిః.
అభిత్వా శూర ణో నుమో దుగ్ధా ఇవ ధేనవః. ఈశానమస్య జగతః స్వర్దృశమీశానమింద్ర తస్థిష ఇతి తస్మాదుచ్యతే ఈశానః.
అథ కస్మాదుచ్యతే భగవాన్మహేశ్వరః యస్మాద్భక్తా జ్ఞానేన భజంత్యనుగృహ్ణాతి చ వాచం సంసృజతి విసృజతి చ సర్వాన్భావాన్పరిత్యజ్యాత్మజ్ఞానేన యోగైశ్వర్యేణ మహతి మహీయతే తస్మాదుచ్యతే భగవాన్మహేశ్వరః.తదేతద్రుద్రచరితమ్ ॥ ॥ 4 ॥

ఏషో హ దేవః ప్రదిశో ను సర్వాః పూర్వో హ జాతః స ఉ గర్భే అంతః.
స ఏవ జాతః జనిష్యమాణః ప్రత్యఙ్జనాస్తిష్ఠతి సర్వతోముఖః.
ఏకో రుద్రో న ద్వితీయాయ తస్మై య ఇమాంల్లోకానీశత ఈశనీభిః.
ప్రత్యఙ్జనాస్తిష్ఠతి సంచుకోచాంతకాలే సంసృజ్య విశ్వా భువనాని గోప్తా.
యో యోనిం యోనిమధితిష్ఠతిత్యేకో యేనేదం సర్వం విచరతి సర్వం.
తమీశానం పురుషం దేవమీడ్యం నిచాయ్యేమాం శాంతిమత్యంతమేతి.
క్షమాం హిత్వా హేతుజాలాస్య మూలం బుద్ధ్యా సంచితం స్థాపయిత్వా తు రుద్రే.
రుద్రమేకత్వమాహుః శాశ్వతం వై పురాణమిషమూర్జేణ పశవోఽనునామయంతం మృత్యుపాశాన్.
తదేతేనాత్మన్నేతేనార్ధచతుర్థేన మాత్రేణ శాంతిం సంసృజంతి పశుపాశవిమోక్షణం.
యా సా ప్రథమా మాత్రా బ్రహ్మదేవత్యా రక్తా వర్ణేన యస్తాం ధ్యాయతే నిత్యం స గచ్ఛేత్బ్రహ్మపదం.
యా సా ద్వితీయా మాత్రా విష్ణుదేవత్యా కృష్ణా వర్ణేన యస్తాం ధ్యాయతే నిత్యం స గచ్ఛేద్వైష్ణవం పదం.

యా సా తృతీయా మాత్రా ఈశానదేవత్యా కపిలా వర్ణేన యస్తాం ధ్యాయతే నిత్యం స గచ్ఛేదైశానం పదం.
యా సార్ధచతుర్థీ మాత్రా సర్వదేవత్యాఽవ్యక్తీభూతా ఖం విచరతి శుద్ధా స్ఫటికసన్నిభా వర్ణేన యస్తాం ధ్యాయతే.
నిత్యం స గచ్ఛేత్పదమనామయం.
తదేతదుపాసీత మునయో వాగ్వదంతి న తస్య గ్రహణమయం పంథా విహిత ఉత్తరేణ యేన దేవా యాంతి యేన పితరో యేన ఋషయః పరమపరం పరాయణం చేతి.
వాలాగ్రమాత్రం హృదయస్య మధ్యే విశ్వం దేవం జాతరూపం వరేణ్యం.
తమాత్మస్థం యేను పశ్యంతి ధీరాస్తేషాం శాంతిర్భవతి నేతరేషాం.
యస్మిన్క్రోధం యాం చ తృష్ణాం క్షమాం చాక్షమాం హిత్వా హేతుజాలస్య మూలం.
బుద్ధ్యా సంచితం స్థాపయిత్వా తు రుద్రే రుద్రమేకత్వమాహుః.
రుద్రో హి శాశ్వతేన వై పురాణేనేషమూర్జేణ తపసా నియంతా.
అగ్నిరితి భస్మ వాయురితి భస్మ జలమితి భస్మ స్థలమితి భస్మ వ్యోమేతి భస్మ సర్వంహ వా ఇదం భస్మ మన ఏతాని చక్షూంషి యస్మాద్వ్రతమిదం పాశుపతం యద్భస్మ నాంగాని సంస్పృశేత్తస్మాద్బ్రహ్మ తదేతత్పాశుపతం పశుపాశ విమోక్షణాయ ॥ ॥ 5 ॥

యోఽగ్నౌ రుద్రో యోఽప్స్వంతర్య ఓషధీర్వీరుధ ఆవివేశ.
య ఇమా విశ్వా భువనాని చక్లృపే తస్మై రుద్రాయ నమోఽస్త్వగ్నయే.
యో రుద్రోఽగ్నౌ యో రుద్రోఽప్స్వంతర్యో ఓషధీర్వీరుధ ఆవివేశ.
యో రుద్ర ఇమా విశ్వా భువనాని చక్లృపే తస్మై రుద్రాయ నమోనమః.
యో రుద్రోఽప్సు యో రుద్ర ఓషధీషు యో రుద్రో వనస్పతిషు.
యేన రుద్రేణ జగదూర్ధ్వంధారితం పృథివీ ద్విధా త్రిధా ధర్తా ధారితా నాగా యేఽన్తరిక్షే తస్మై రుద్రాయ వై నమోనమః.

మూర్ధానమస్య సంసేవ్యాప్యథర్వా హృదయం చ యత్.
మస్తిష్కాదూర్ధ్వం ప్రేరయత్యవమానోఽధిశీర్షతః.
తద్వా అథర్వణః శిరో దేవకోశః సముజ్ఝితః.
తత్ప్రాణోఽభిరక్షతి శిరోఽన్నమథో మనః.
న చ దివో దేవజనేన గుప్తా న చాంతరిక్షాణి న చ భూమ ఇమాః.
యస్మిన్నిదం సర్వమోతప్రోతం తస్మాదన్యన్న పరం కించనాస్తి.
న తస్మాత్పూర్వం న పరం తదస్తి న భూతం నోత భవ్యం యదాసీత్.
సహస్రపాదేకమూర్ధ్నా వ్యాప్తం స ఏవేదమావరీవర్తి భూతం.
అక్షరాత్సంజాయతే కాలః కాలాద్వ్యాపక ఉచ్యతే.
వ్యాపకో హి భగవాన్రుద్రో భోగాయమనో యదా శేతే రుద్రస్తదా సంహార్యతే ప్రజాః.
ఉచ్ఛ్వాసితే తమో భవతి తమస ఆపోఽప్స్వంగుల్యా మథితే మథితం శిశిరే శిశిరం మథ్యమానం ఫేనో భవతి ఫేనాదండం భవత్యండాద్బ్రహ్మా భవతి బ్రహ్మణో వాయుః వాయోరోంకారః ఓంకారాత్సావిత్రీ సావిత్ర్యా గాయత్రీ గాయత్ర్యా లోకా భవంతి. అర్చయంతి తపః సత్యం మధు క్షరంతి యద్ధ్రువం. ఏతద్ధి పరమం తపః. ఆపోఽజ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూర్భువః స్వరో నమ ఇతి ॥ ॥ 6 ॥

య ఇదమథర్వశిరో బ్రాహ్మణోఽధీతే అశ్రోత్రియః శ్రోత్రియో భవతి అనుపనీత ఉపనీతో భవతి సోఽగ్నిపూతో భవతి స వాయుపూతో భవతి స సూర్యపూతో భవతి స సర్వేర్దేవైర్జ్ఞాతో భవతి స సర్వైర్వేదైరనుధ్యాతో భవతి స సర్వేషు తీర్థేషు స్నాతో భవతి తేన సర్వైః క్రతుభిరిష్టం భవతి గాయత్ర్యాః షష్టిసహస్రాణి జప్తాని భవంతి ఇతిహాసపురాణానాం
రుద్రాణాం శతసహస్రాణి జప్తాని భవంతి.

ప్రణవానామయుతం జప్తం భవతి. స చక్షుషః పంక్తిం పునాతి. ఆ సప్తమాత్పురుషయుగాన్పు నాతీత్యాహ భగవానథర్వశిరః సకృజ్జప్త్వైవ శుచిః స పూతః కర్మణ్యో భవతి.

ద్వితీయం జప్త్వా గణాధిపత్యమవాప్నోతి.

తృతీయం జప్త్వైవమేవానుప్రవిశత్యోం సత్యమోం సత్యమోం సత్యం ॥ ॥ 7 ॥

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇత్యథర్వశిరోపనిషత్సమాప్తః**